కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
'సిద్ధ పంచరిష్టాలు'
అశ్వగంధ, నిస్సత్తువ, నరముల బలహీనత వార్ధక్యము వలన బబ్బులు, మలిమా ంద్యము యింకను అనేక వ్యాధులు అబద్ధమైన మంగు సరియైన అనుపానాలతో పుచ్చుకొని వ్యాధి నుండి విముక్తి పొందండి
కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ & కం ప్రైవేట్ లి
18/1,14 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1

Regd No M 1118

సంపుటం 46 సంచిక 27

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

బుధవారం 29-4-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయా పైసా

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS & MANGALORE
ఐరిస్ సిరాలు ఫౌంటెన్ కలములకు చాల మంచివి.
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4 మంగుళూరు.

సరిహద్దుల సర్దుబాటువల్ల ఆంధ్రప్రదేశ్‌కు 30 వేల తమిళుల బదిలీ

అంతరిక్షంలో అణ్వస్త్ర పరీక్షల నిల్పుదల సమస్య

రష్యా వైఖరికి ఐక్ అసంతృప్తి

వాషింగ్టన్, ఏప్రిల్ 27: ఆకాశంలో జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షలను వెంటనే నిలిపివేయటానికి సోవియట్ యూనియన్ అంగీకరించకపోవటంపై అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ పరీక్షల పూర్తి నిలుపుదలను సాధించాలని అమెరికా అభిలషించిందని అధ్యక్షుడు నొక్కిచెప్పారు.

కొత్త విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌తో శ్రీ ఐసెన్‌హోవర్ సంప్రదిస్తూ వుండగా, ఈ ప్రకటన వెలువడ్డది. ఇందులో వాడిన పదజాలం మంచి ఘాటుగా వుంది

ఆకాశంలో 80 మైళ్ల ఎత్తువరకు పరీక్షలు జరుపకుండా వెంటనే నిషేధించాలన్న అన్యాన్ని విజ్ఞప్తిని త్రోసిపుచ్చుతూ, రష్యాప్రధాని శ్రీ కృష్ణ్చేవ్ క్రిందటి శుక్రవారం నాడు జవాబు పంపించారు ఈ లేఖను పురస్కరించుకొని యిప్పుడీ ప్రకటన జరిగింది

ఈ పరీక్షల సమస్యపై ఒడంబడికను సాధించటానికి, అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్లు ఏప్రిల్ 21-న జనీవాలో మళ్ళీ చర్చలు ప్రారంభించాయి అదే రోజున అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, పై విధంగా విజ్ఞప్తి చేస్తూ, శ్రీ కృష్ణ్చేవ్‌కు లేఖ వ్రాశారు

వైట్ హౌస్ ప్రకటనను, ప్రకటనకార్యదర్శి శ్రీ హాగర్టీ, విలేకరులకు చదివి వినిపించారు

అధ్యక్షుడు, ఏప్రిల్ 18 నాటి తన లేఖలో సూచించినవిధంగా, వెంటనే చర్య తీసుకొనటానికి శ్రీ కృష్ణ్చేవ్ సుముఖంగా లేనందుకు, అధ్యక్షుడు, విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ గూడా బాగా ఆశాభంగం చెందారు.

కృష్ణ్చేవ్ లేఖలో పేర్కొన్న దానికి విరుద్ధంగా యీ పరీక్షలను పూర్తిగా నిషేధించాలని అమెరికా కోరుతున్నది.

అధ్యక్షుడు, అసలు 1958 ఆగస్టులోనే అణ్వస్త్రపరీక్షల సంపూర్ణ నిషేధాన్ని ప్రతిపాదించిఉన్నారు దాని కోసమే అమెరికా, అయిదు మాసాలుగా జనీవాలో సతమతం అవుతున్నది, అని శ్రీ హాగర్టీ తెలియజేశారు.

అయితే సోవియట్ యూనియన్ దీనిని పడనీయటంలేదు

అసలు ప్రధానాంశాన్ని—తనిఖీ ఒడంబడికలో విధానం-గురించి సోవియట్ యూనియన్ ఏమీ సూచించలేదు.

సోవియట్ వైఖరిలో మార్పు కలదనే అధ్యక్షుడు, విదేశాంగమంత్రి ఆశిస్తున్నారు, అని యీ ప్రకటనలో ఉంది.

సోవియట్ కొత్తప్రతిపాదన

జెనీవా, ఏప్రిల్ 27 ఏటా ఇన్ని తనిఖీలు జరుగటానికి త్రైరాజ్య అణ్వస్త్ర సమావేశం అంగీకరించాలని సోవియట్ యూనియన్ నేడు ప్రతిపాదించింది. ఇట్లా అంగీకరిస్తే అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తూ అంతర్జాతీయ ఒడంబడిక ఒకటి కుదుర్చుకోటానికి వీలుంటుందని యీ ప్రతిపాదన తెలుపుతున్నది.

ఈ మూడు రాజ్యాలలోను యీ తనిఖీలు జరుగవలసి వస్తుందని, సోవియట్ ప్రతినిధి శ్రీ సెమ్యోన్ సరాన్‌కిన్, బ్రిటన్, అమెరికా ప్రతినిధులకు సూచించారు.

ఈ ఒడంబడికను గౌరవంగా భంగించకుండా నిరోధించటానికి యీ చర్య ఉపకరిస్తుందని వీరన్నారు.

సోవియట్ ప్రధాని శ్రీ కృష్ణ్చేవ్ తెచ్చిన యీ ప్రతిపాదన, యీ సమావేశంలో ఒక ఒడంబడిక కుదరటానికి దోహదం కలిగిస్తుందనిగూడ శ్రీ సరాన్‌కిన్ తెలియజేశారు

అమెరికా ప్రతిపాదనను శ్రీ కృష్ణ్చేవ్, గతవారాంతంలో నిరాకరించిన తరువాత నేడు మళ్ళీ యీ సమావేశం ప్రారంభమైంది

ఈ పరీక్షలను అసలు పూర్తిగా నిషేధించే టట్లు ఒప్పందాన్ని కుదుర్చుకోటానికి, యీ మూడు దేశాలు యిప్పుడు కృషిసాగిస్తాయి

అజమాయిషీ సంఘంలో వీటో అధికారాలు ఉండాలని రష్యాకోరటం బయటికిరాని సంఘటనలను సరించి దర్యాప్తు జరిపిందటానికి తనిఖీ బృందాలను పంపేవిషయం, ఈ నిషేధాన్ని పర్యవేక్షించి అజమాయిషీ స్థావరాల్లో సిబ్బంది నియామకం—యీ మూడు అంశాలపైన అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

అజాద్ కాశ్మీర్ అధ్యక్షుని ఎన్నిక

కరాచీ, ఏప్రిల్ 27 అజాద్ కాశ్మీర్ అధ్యక్షుడుగా కే॥ శే॥ జిన్నాకు కార్యదర్శిగా పనిచేసిన కె హెచ్. ఖుర్షీద్‌ను ముస్లిం మహాసభ కార్యవర్గం ఎన్నుకున్నట్లు రావల్పిండి నుంచి వార్తచేరింది మే 1 తే ప్రమాణస్వీకారం జరుగుతుంది

పెనామాపై విదేశీ దండయాత్ర

క్యూబాప్రధాని మద్దతు ఉన్నట్లు వెల్లడి

పెనామానగరం, ఏప్రిల్ 26 — పెనామాలో దిగిన 50-60 మంది సాయుధులైన విదేశీయుల సహాయంతో క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో పంపిన క్యూబన్లు ఇద్దరు రని ప్రభుత్వోద్యోగి ఒకరు వెల్లడి చేశారు

పెనామాను విముక్తికల్పించటం కోసం తాము వచ్చినట్లు ఈ విదేశీయులు చెపుతున్నారని పెనామా న్యాయశాఖ మంత్రి సీనార్ జోస్ బాజన్ తెలియజేశారు

ఈ ముఠా ఇంకా లోతట్టుకు కదలిపోతున్నదని నేటిరాత్రి తెలియవచ్చింది బ్రిటిష్ హాన్డ్యూరాస్ సరిహద్దు ఫ్రాంటిన్‌భర్త రాబర్టో ఏరియాస్‌కు ఈ దండయాత్రతో సంబంధంవున్నట్లు భావిస్తున్నామనిసీనార్ బాజాన్ చెప్పారు బాలరినా ఫ్రాంటిన్ ఇక్కడ బ్రెజిల్ రాయబార కార్యాలయంలో ఉంది

ఈ తిరుగుబాటుదారుల లాంచి శుక్రవారం రాత్రి శాంటా ఇసబెల్లే అనే పోట ఒడ్డుబట్టందని తెలిసింది

ఈ ప్రాంతం అంతా మిట్టపల్లాలతో కూడిన దట్టమైన అరణ్యప్రాంతం దీనిని శాన్‌బ్లాస్ ద్వీపకల్పమనిఅంటారు

పరిస్థితిని అదుపుచేయగల విశ్వాసం ప్రభుత్వానికివున్నట్టు మంత్రిచెప్పారు

ప్రభుత్వ సైన్యాలు తిరుగుబాటు దారులను ఎట్లా ఎదుర్కొంటాయి అని ప్రశ్నించగా 'మరణా భయము లేదు మనమక్కడికివెళ్ళి వారిని పట్టుకొంటాము' అన్నారు కొలంబ్రాంతంలోని అమెరికా అధికారులను సహాయం అర్థించలేదని గూడా సీనార్ బాజన్ చెప్పారు

పనామా ప్రభుత్వానికి అమెరికా సహాయం

వాషింగ్టన్, ఏప్రిల్ 27 పనామాలో బయలుదేరిన విప్లవాన్ని అనిచివేయడానికి ఆ ప్రభుత్వానికి కేలికరకం ఆయుధాలు, మందుగుండు, అమెరికా నేడు సరఫరా చేసింది పనామా ప్రభుత్వంతరఫున రాయబారి చేసిన అభ్యర్థన పురస్కరించుకుని వెంటనే ఈ సహాయం అందజేసింది.

దళారీలను తప్పించి ధరలను అదుపుచేయడమే లక్ష్యం

ఆహారధాన్యాల వ్యాపార పథకం: కేంద్ర ఆహారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించడానికిగల కారణం వ్యక్తులను ఈ రంగం నుంచి పూర్తిగా తొలగించడంకోసంగాదని, అరాచక, అస్థిర పరిస్థితులు మార్కెట్‌లో కల్పించి తేలికగా డబ్బు సంపాదించే కొన్ని శక్తులను అదుపులో ఉంచడంకోసమేనని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ నేడు వ్యవసాయ మార్కెటింగ్‌కు సంబంధించిన ఒక సాంకేతిక సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలకు చెందిన 50 మంది ప్రతినిధులు ఈసమావేశంలో పాల్గొన్నారు ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార సంస్థ, ఆసియా, తూర్పు ఆసియా, ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఈసమావేశం జరుగుతున్నది

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రారంభం చేస్తూ ఇలా అన్నారు "భారతదేశంలో ఆహారధాన్యాల ధరలు అధికంగా ఉండటం చాలా చిక్కులకు దారితీసుంది క్రింద వర్గాలవారి ఆదాయాలలో నూరింట 70 వంతుల వరకు భుక్తికే సరిపోతుంది కనుక ఈ వ్యాపారంలో దళారీలను పైకిరానిచ్చి ప్రణాళికను భగ్నం చేయలేము ఉత్పత్తిదారుకు, ప్రజలకు కూడా ధర న్యాయంగా ఉండేట్లు చూడటమే ప్రభుత్వ లక్ష్యం చివరకు గ్రామాలలో అదనపు పంటను గ్రామస్థాయిలోనే సేవా సహకార సంఘాలద్వారా సేకరించి మార్కెటింగు సంఘాలద్వారా ప్రజలకు అమ్మించాల్సి వుంటుంది ఈ విధంగా వ్యాపారంలో స్పెక్యులేషన్, సరుకు దాచడం, నివారించవచ్చునని మా ఆశ"

అయితే ఒకసారి వందలు వేలు, సంవత్సరాలలో ఈ సేవాసహకార సంఘాలు నెలకల్పలేము గనుక ప్రస్తుతానికి ప్రభుత్వ ఆదేశాలకు లోబడే పనిచేసే వ్యాపారులకు మాత్రం ఉంచుతిస్తాం దళారులకు న్యాయమైన కమిషన్ లభిస్తుంది రైతుకు సరియైనధర ముట్టజెప్పుతారు క్రమంగా కొనుగోళ్ళు ఎక్కువచేసి పూర్తి అజమాయిషీ, అదుపు ఉండగల పరిస్థితిని సృష్టిస్తాము అప్పుడు విరివిగా సహకార సంఘాల ద్వారా మార్కెటింగు జరుగుతుంది"

మద్రాసు, ఏప్రిల్ 26 శ్రీ ఎస్ ఎస్ అళ్వాకప్పన్ (మధుర) మరల తమిళ నాడు గజెటెడ్ ప్రభుత్వోద్యోగులసంఘం అధ్యక్షులుగా ఎన్నికైనారు

ఈ అక్టోబరు నుంచి అమలులోకి రావచ్చని శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

విదేశీవార్తల సేకరణకుఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 భారతీయ వార్తా పత్రికలకు విదేశీ వార్తలను సరఫరా చేసేందుకు జరుగవలసిన ఏర్పాట్లను గురించి వచ్చే కొద్ది నెలలలోను ఒక పథకం రూపొందించాలని ఉద్దేశిస్తున్నట్లు లోక్‌సభలో నేడు, సమాచార మంత్రి శ్రీ బి వి కేస్కర్ తెలుపుచేశారు వీలైనన్ని మార్గాల ద్వారా విదేశీ వార్తల సేకరణకు తృప్తికరమైన ఏర్పాట్లకై, ఈ విషయాన్నంతా ప్రభుత్వం పునరాలోచిస్తోందని చెప్పారు

కేంద్రం పంపిన బిల్లుకు రాష్ట్రశాసనసభ ఆమోదం

ఉదకమండలం, ఏప్రిల్ 27 ఆంధ్రప్రదేశ్ - మద్రాసు (సరిహద్దులమార్పు) బిల్లు 1959 అక్టోబరు 1 నుండి అమల్లోకి రావచ్చని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం ఇవ్వాళ రాష్ట్రశాసనసభలో సూచించారు సభవారు బిల్లును సవరణలు ఏమీ లేకుండా ఆమోదించారు

సరిహద్దులమార్పిడిమూలంగా మద్రాసుకు మొత్తం 405 చదరపుమైళ్ళ విస్తీర్ణముగల 250 గ్రామాలు 2 లక్షల 30 వేల జనాభా ఆంధ్రనుండి బదిలీ అవుతాయని, ఇందులో 16 వేలమంది తెలుగువారని, ఆంధ్రకు మద్రాసునుంచి 325 చదరపుమైళ్ళ విస్తీర్ణముగల 151 గ్రామాలు 95 వేల జనాభా బదిలీ అవుతాయని ఇందులో 30 వేలమంది తమిళులనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెల్లడించారు

బిల్లును సభవారి పరిశీలనకు ప్రతిపాదిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ బిల్లు ఫలితంగా ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి మారే గ్రామాలు జనాభాకు సంబంధించిన వివరాలు తెలిపారు

"తిరుత్తణి తాలూకానుండి 288 గ్రామాలు 203,689 జనాభా, పుత్తూరు తాలూకానుండి ఒక గ్రామం 142 మంది జనం చిత్తూరు తాలూకానుండి 29 గ్రామాలు 36,526 జనం మొత్తం 318 గ్రామాలు 240,357 జనాభా ఆంధ్రప్రదేశ్ నుండి మద్రాసుకు మారుతుంది మొత్తం విస్తీర్ణం 405 15 చదరపుమైళ్లు వుంటుంది.

మద్రాసునుండి ఆంధ్రప్రదేశ్‌కు తిరువళ్లూరు తాలూకానుండి 76 గ్రామాలు 49,709 జనాభా, పాన్నేరి తాలూకానుండి 72 గ్రామాలు 45085, నెలంజల్లా కృష్ణగిరి తాలూకానుండి మూడుగ్రామాలు 802 జనాభా మొత్తం 151 గ్రామాలు 95,546 మంది జనం మారుతారు విస్తీర్ణం 325 39 చదరపుమైళ్లు వుంటుంది ఈ మార్పుల ఫలితంగా మద్రాసులో గ్రామాలు 167 జనాభా 1,44,311 పెరుగుతాయి విస్తీర్ణం 78 76 చదరపుమైళ్ళు పెరుగుతుంది

అయితే ఈ విషయాన్ని, మార్పును లాభనష్టం దృష్ట్యా చూడకూడదు. ఎల్లా చేసినా సరిహద్దులలో ద్విభాషాస్వభావం తప్పదు

భాషలనుబట్టి 1,58,048 తమిళులు 77,274 మంది తెలుగువారు 5040 మంది ఇతరులు చిత్తూరు పుత్తూరు, తిరుత్తణి తాలూకాలనుండి మద్రాసులో చేరనున్నారు.

మద్రాసునుండి ఆంధ్రప్రదేశ్‌కు (పాన్నేరి, తిరువళ్ళూరు, కృష్ణగిరి) మారే ప్రాంతంలో 81,991 తమిళులు, 61,576 తెలుగువారు 1958 గణాంకాలు ఇతరులు వుంటారు ఆంధ్రరాష్ట్రమునకు 31,991 తమిళులు వెడుదూ వుంటే, మద్రాసురాష్ట్రంలో తెలుగు జనాభా 16000 పెరుగుతుంది"

"1958 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన పుట్టినుండి ఈ సరిహద్దుతగాదా వుంటూవచ్చింది సరిహద్దుల సర్దుబాటు స్వల్ప విషయమే అయినప్పటికీ తగాదావున్న ప్రాంతాలను నిర్మూలించేయటం జరిగింది ఈ ఆరేళ్ళలో తిరుత్తణి తాలూకాలో అభివృద్ధి కార్యక్రమం

(2 వ పేజీ చూడుడు)

పెళ్లి అయిన పిల్లల అపహరణ, మారుపెళ్లిళ్లు

పంజాబీ దంపతుల చర్య: నలుగురిపై నేరారోపణ

హైదరాబాదు, ఏప్రిలు 27 ఉత్తరాది దంపతుల జంట ఒకటి, పెళ్ళి అయిన ఇద్దరు యువతులను తీసుకొని వెళ్ళి మరల వివాహం జరిపించినట్లు తెలిసింది

ఈ యువతులను తీసుకొని వెళ్ళిన దంపతులను, ఈ పిల్లలనూ వారి భర్తలతోసహా, పంజాబ్‌నుండి సిటీ పోలీసు క్రైంబ్రాంచివారు తరలానికి తీసుకొని వచ్చారు త్వరలో విరందరిపైన విచారణ జరుగుతుంది

రెండు నెలల క్రిందట హరీమా బీ, జగ్మల్ సింగ్ అనేవారు ఈ ఇద్దరు పిల్లల్ని కలుసుకున్నారు వీరికి ఒక తౌర్పుడు ముఠాకు సంబంధం వుందనే అనుమానం వుంది వీళ్ళిద్దరు ఆ పిల్లలకు చీరెలు, నగలు ఇస్తామని మభ్యపెట్టి వారిని పంజాబ్ తీసుకొని వెళ్లారు అక్కడ ఒక అమ్మాయిని బుధ్రాం అనే వానికి ఎనిమిది వందల రూపాయలకు అమ్మారు రెండవ అమ్మాయిని 11 వందల రూపాయలకు పోభ్రాం అనే వానికి విక్రయించారు

ఈ విషయమై సెంట్రల్ క్రైం స్టేషన్ దర్యాప్తు సాగిస్తున్నారు

దక్షిణప్రాంతీయ మండలి సభ్యత్వం

శ్రీ పట్టాభిరామారావు నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 28 విద్యామంత్రి శ్రీ ఎన్ బి పి పట్టాభిరామారావును కే॥ శే॥ కళావెంకటరావుస్థానే దక్షిణప్రాంతమండలి సభ్యుడుగా నియమించారు

పెద్దయ్యాల్లు కులాలకు జాతులకు శాసనసభల్లో స్థానాల ప్రత్యేకింపు

1960 తర్వాత కూడా పొడిగించాలని భారతప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 రాజ్యాంగంలో పేర్కొన్న పదేండ్లుగా కనుక రిజర్వేషన్లు శాసనసభల్లోను పార్లమెంటులోను, పెద్దయ్యల్లు కులాలకు జాతులకు స్థానాలు ప్రత్యేకించే పద్ధతి పొడిగించడం గురించి ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తోందని, సర్కారులలో తగు నిర్ణయం జరుగుతుందని, దేశీయ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి వయలెట్ ఆల్వా నేడు లోక్‌సభలో చెప్పారు

1957-58 సంవత్సరానికి పెద్దయ్యల్లు కులాల, జాతుల, కమిషనరు సమర్పించిన నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీమతి ఆల్వా ఇలా అన్నారు

"స్థానాల కేటాయింపు వచ్చేఏడాది జనవరిలో రద్దవుతుంది పార్లమెంటులో జనరల్ స్థానాలకు కొందరు పెద్దయ్యల్లు కులాలవారు జాతులవారు ఎన్నికయ్యారు వారిలో నుంచి కార్యకర్తలుంటే, స్థానాలు కేటాయించనిచో ఎన్నికకాలేమన్ని భయంఉండగు ఈ తెలవారి సమస్య ఎన్నో సంవత్సరాలుగా ఉంటోంది ఇక్కడ ఉద్రేకంతో మాట్లాడిన సభ్యులు దేశమంతా తిరిగి అజాతుల స్థితిగతుల అభివృద్ధికి తగు సిఫారసులు చేస్తే పరిశీలిస్తాం ప్రభుత్వం ఇప్పటికి ఈ సమస్యను చాలా త్వరితత్వంగా పరిష్కరిస్తున్నది

"రాజ్యాంగంలోని 339 సూత్రం ప్రకారం పెద్దయ్యల్లు ప్రాంతాల పరిపాలనకు, పెద్దయ్యల్లు జాతుల సంక్షేమానికి గాను ఒక సంఘాన్ని త్వరలో నియామించాలని ఉద్దేశిస్తున్నాము"

"మతం మార్పిడి పూర్వకాలం వలె పెద్ద ఎత్తున జరగడంలేదు పెద్దయ్యల్లు జాతులవారు ఒకవేళ మతం మార్చుకున్నవారి ఆచార సంప్రదాయాలు, నూరటంలేదు కాని పెద్దయ్యల్లు కులాల కట్టుబాట్లు మాత్రం మారిపోతున్నాయి శాస్త్రమతం పుచ్చుకున్నవారు తాము మనకు పడినవర్గంవారిమని తెలియజేసి ప్రభుత్వం వద్ద తగు సౌకర్యాలు కోరవచ్చు ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది.

'విజయవాడ ఆస్పత్రి భవన నిర్మాణం ఆరంభించాలి'

ముఖ్యమంత్రికి పురప్రముఖుల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 27 విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తభవనాలను కొత్తస్థలంలో నిర్మించే పథకాన్ని రద్దు చేస్తూ జారీచేసిన ఉత్తరువును ఉపసంహరించ వలసినదిగానూ, వెంటనే ఈ భవనాన్ని నిర్మించే యేర్పాట్లు చేయవలసినదిగానూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికీ, శాసనసభ సభాపతి శ్రీ కాళేశ్వరరావుకూ విజ్ఞప్తిచేస్తూ విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి ప్రభృతులు ఒక ప్రకటన చేశారు బెజవాడ వైద్యసంఘం అధ్యక్షుడు డాక్టరు టి వి. ఎస్. చలపతిరావు, బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ కొణికిమళ్ళ నాగభూషణరావు, సేవాసమాజం కార్యదర్శి శ్రీ టి ఎస్ రామారావు, శ్రీయుతులు ఆర్ వి రాఘవరావు పి. ఎస్ గిరి, డి రామదాసు ప్రభృతులు కూడా ప్రకటనపై సంతకాలు చేశారు.

విజయవాడ నగరంలో ఆధునిక హంగులన్నీ కల ఆసుపత్రి భవనం అవసరాన్ని ప్రకటనలో ఎత్తిచూపి, ఈ సమస్యపట్ల ముఖ్యమంత్రి వైఖరికి విచారం ప్రకటించారు ఇదివరకటి ప్రభుత్వమూ, తన ప్రభుత్వమూ ఈ పథకానికి అనుకూలంగా జారీచేసిన ఉత్తరువులను ముఖ్యమంత్రి వైఖరిని, విజయవాడ నియోజకవర్గ శాసనసభ్యుడైన, శాసనసభ సభాపతి శ్రీ కాళేశ్వరరావు సమర్థించనందుకు సమంజసంగా లేదని ప్రకటనలో విమర్శించారు ఈ పథకం సందర్భంలో నిధియవసరాలు తమ నాగాలాలకు ఎన్నడూ విస్మరించలేదని వివరించారు

భారతదేశంలో రాగి త్రవ్వకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27. భారతదేశంలో రాగిగనుల త్రవ్వకాన్ని అభివృద్ధి పరిచే విషయంలో పోలండ్ చేయగల సహాయం గురించి పోలిష్ విదేశీ వ్యాపారశాఖ మంత్రి ట్రాంపెజన్‌స్కీ, భారత ప్రభుత్వ గనులశాఖమంత్రి మూలవ్యాత్తో ఇవాళ చర్చించారు. భారతదేశంలో పోలిష్ రాయబారి కూడా ఈ చర్చలకు హాజరయ్యారు.

పోలిష్ మంత్రి ఈ దేశం 10 రోజుల పాటు సుహృద్భావ యాత్ర సాగించడానికి నిష్క్రమించుబుధవారం నాగపుర వచ్చారు.

EMPLOYMENT FOR
S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE
పరిశ్రమలలో 3 నెలలు శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మద్రాసు, హైదరాబాదు, బెజవాడ, తిరుచ్చి, మధురయందు మంచి ప్రభుత్వ ఉద్యోగములు పొందవచ్చును. ప్రభుత్వములో గుమాస్తాలుగాను, ఉపాధ్యాయులు వగైరాలుగాను పని చేసేందుకంటే, ఇది మధ్యతరగతిబాల, బాలికలకు చక్కని అవకాశము. మద్రాసు, బెజవాడ, మధురయందు శిక్షణ యివ్వబడును. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం కలసిరు. 1/- ఖరీదు. మనియార్డరు పంపి లేదా స్వయంగా చెల్లించి పొందగలము. మీకైనను స్నేహితులకైనను ఒక్క పోస్టుకార్డుపై వ్రాయండి. మీకు ప్రాస్పెక్టస్ పంపబడును. కేవలం ఒక్క పోస్టుకార్డుపై వ్రాయండి. Principal, Madras College of Engineering, 97, Swami Naicken Street, Chintadripet, Madras-2



గంటల పంచాంగం

వికారినామ సం॥ చైత్ర బ॥ సప్తమి 1959 సం॥ ఏప్రిల్ 29 బుధవారం బు॥ సప్తమి 14-31 ఉ॥ 16-11 వర్జ్యం 20-18 ల 21-54 కు.

బ॥ అష్టమి ఏప్రిల్ 30 గురువారం గు॥ అష్టమి 18-57 శ్రవణం 16-28 వర్జ్యం 20-37 ల 22-17 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవరి యుపకృతియు తన మనంబున కగు బా
పొరంబు వలె నీయకునికి
మరణంబును మరణమదర; మహిమలు తెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ చైత్ర బ॥ సప్తమి బుధవారం

దక్షిణ సరిహద్దు

కేంద్రప్రభుత్వం అందజేసిన ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల సరిహద్దు సర్దుబాటు బిల్లు ముసాయిదాను ఏవిధమైన సవరణలు లేకుండానే మద్రాసు శాసనసభ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ జులైన మావేశంలో పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పివున్నారు. ఉభయరాష్ట్రాలు అంగీకరించిన పిమ్మట పార్లమెంటు దీన్ని శాసనంచేస్తుంది. మద్రాసు ఆర్థికమంత్రి సూచించినట్లు వచ్చే అక్టోబరు 1-వ తేదీనాటికి శాసనం అమలుజరిగి కొత్తసరిహద్దు ఏర్పడవచ్చు.

ఇదిగత సంవత్సరం మే మాసంలో శ్రీపటాస్కర్ ఇచ్చిన తీర్పును ఆధారంగా పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన బిల్లు;తీర్పుకు ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడివ్యవహరించవలసిందే కాబట్టి ఆంధ్రశాసన సభలో కూడా ఈ బిల్లుకు సవరణలు రావనీ, వచ్చినా సభామోదం పొందవనీ భావించవలసి వుంటుంది. బిల్లు ప్రకారం సరిహద్దును సర్దుబాటు చేసుకున్నందువల్ల చిత్తూరుజిల్లాలోని చిత్తూరు, తిరుత్తణి, పుత్తూరు తాలూకాలలో 318 గ్రామాలు (మొత్తం దాదాపు 405 చ॥ మైళ్ళ, విస్తీర్ణం రెండు లక్షల నలభై వేల జనాభా) మద్రాసు రాష్ట్రంలో చేరిపోవడమూ, చెంగల్పట్టు జిల్లాలోని తిరువళ్లూరు, పొన్నేరి తాలూకాలకు, సేలం జిల్లా కృష్ణగిరి తాలూకాకు చెందిన 149 గ్రామాలు (విస్తీర్ణం 326 చ॥ మైళ్లు; జనాభా దాదాపు 95 వేలు) ఆంధ్రప్రదేశ్‌లో కలసిపోవడమూ జరుగుతుంది. ఈ మార్పువల్ల దాదాపు 32 వేలమంది తమిళులు ఆంధ్రప్రదేశ్‌లో చేరిపోతే, 16 వేలమంది ఆంధ్రులు మద్రాస్ రాష్ట్రానికి బదిలీ అవుతారు.

ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల ఈ సరిహద్దు సమస్య రెండున్నర సంవత్సరాల క్రితమే పరిష్కారం కావలసింది; ఉభయప్రభుత్వాల ప్రతినిధులు పరస్పర సమాలోచనలద్వారా పరిష్కరించుకోవాలని జరిపిన తొలి ప్రయత్నాలు ఫలించని కారణంగా కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిగా శ్రీ పటాస్కర్ ను నియమించింది. వారు ఉభయ ప్రభుత్వాలతో చర్చలుజరిపి ముందు ఒక తీర్పును, తర్వాత అనుబంధంగా మరొక అదనపు తీర్పును ఇవ్వడం జరిగింది. వారి తీర్పుల ప్రాతిపదికగానే ఇప్పటి బిల్లు తయారైంది. ఇందులో సమాజసిద్ధంగా ఆంధ్రులకు రావలసిన ప్రాంతమంతా వస్తున్నదని చెప్పడానికి వీలులేక పోయినప్పటికీ, ఈ సమస్య ఏదోవిధంగా ఇప్పటికైనా తేలుతున్నందుకు సంతోషపడవలసిందే.

అల్పసంఖ్యాకులైన భాషావర్గాలకువిద్యాభ్యాసానికీ, ఉద్యోగాలకు తగిన సౌకర్యాలు వున్నప్పుడు ఈ మార్పువల్ల అంతగా బాధపడవలసిందేమీ వుండదు. సరిహద్దు మార్పులవల్ల వచ్చిన లాభనష్టాల బేరీజులు వేసుకోవడకంటే, రాష్ట్ర ప్రభుత్వాలు అల్పసంఖ్యాకులకు రక్షణ సదుపాయాలు చేకూర్చడానికి శ్రద్ధవహించడం ముఖ్యం. ఈ సదుపాయాలు లేనినాడు ఏ సరిహద్దు మార్పులైనా బాధాకరంగా తయారయ్యే మాట వాస్తవం.

మద్రాసురాష్ట్రానికి వున్న ఉత్తరసరిహద్దుసమస్య పరిష్కారమైనట్లేభావించవచ్చు. ఆంధ్ర రాష్ట్రం ఒరిస్సాతో ఉత్తర సరిహద్దుసమస్యను ఇక పరిష్కరించుకోవాలి. పరస్పర సమాలోచనల ద్వారా తేలని సరిహద్దు సమస్యలను మధ్యవర్తికి వదలి వేయడం కంటే, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సరిహద్దు నిర్ణయ సంఘ నియామకం చేయడం ఉత్తమం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు తగిన శ్రద్ధవహించాలి.

తిరుగుబాటు కేంద్రం కాలింపాంగ్

రహస్యపత్రాలు దొరికాయట

హాంకాంగ్, ఏప్రిల్ 28: ఒక టిబెట్ ఆరామంవద్ది దొరికిన రెండు రహస్య సమాచారాల పత్రాలు, భారతసరిహద్దుపట్టణమైన కాలింపాంగ్ టిబెట్ తిరుగుబాటుదారులకు ప్రధాన కేంద్రమన్న విషయాన్ని ఋజువుచేశాయని, సవరైనా వార్తా సంస్థ లాసా నుంచి నేడొక వార్త ప్రకటించింది.

టిబెట్ తిరుగుబాటును అణచివేసే సందర్భంలో, కుంగ్ లెబిన్ అనే బౌద్ధ రామం దగ్గర యీ సమాచార ప్రతులు పట్టుబడ్డాయని 'సైనా వార్తా సంస్థ' పేర్కొన్నది. లాసానుంచి 1951 లో కాలింపాంగ్‌కు 'పారిపోయిన' ఒక తిరుగుబాటు నాయకునికి, టిబెట్‌లోని పై తరగతి విద్రోహులు, యీ లేఖలు వ్రాశారని యీ వార్తాసంస్థ వెల్లడి చేసింది.

టిబెట్ సంఘటనలపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ఇటీవలి టిబెట్ సంఘటనలమూలంగా ఏర్పడ్డ పరిస్థితిని గురించి రాజ్యసభ మే 4 వ తారీకున చర్చ జరుపుతుంది.

ఈ చర్చను శ్రీ హెచ్. యన్. కుంజ్రూ ప్రారంభిస్తారు.

మురిస్పూరీ, ఏప్రిల్ 27: దలైలామా మాల్ రోడ్డు మీద షికారు వెళ్ళి వచ్చారు.

పిరితోపాటు బిర్లా భవనంలోమరి కొందరు టిబెటన్లు గూడా ఉన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో గరిష్ఠ పరిమితి 40 ఎకరాలు

సహకారసేద్యానికి ఒప్పుకున్నాసరే మిగులుభూమి వదులుకోవలసిందే

లక్నో, ఏప్రిల్ 27: నలభై ఎకరాలు గరిష్ఠపరిమితిగా ప్రస్తుతానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ నేడు విలేఖరులకు చెప్పారు.

ప్రాథమిక సహకార సంఘాల విస్తరణ

ఆంధ్ర, బొంబాయిలలో అత్యధిక సభ్యత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: భారతదేశంలోని 5½ లక్షల గ్రామాలలో నూరాదాపు సగం గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘాలు పనిచేస్తున్నాయి.

రాష్ట్రాలలోని ఈ సహకార సంఘాల సంఖ్యనుగురించిన సమాచారం కేంద్ర రాష్ట్రాలనుంచి యింకా రావలసి వున్నది. మిగిలిన రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రాథమిక నివేదికలనుబట్టి 1957-58 ఆఖరుకు అట్టి సహకార సంఘాలు 1,65,508 వున్నట్లు తేలింది.

ఈ సహకార సంఘాల సభ్యత్వం పైకాలం ఆఖరుకు పదిమిలియనులుదాటి 101,67,730 కు పెరిగింది. అంతకు ముందు సంవత్సరంలోని సభ్యత్వపు సంఖ్య 91,16,846. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యత్వపు సూచికి 1950-51 వ సంవత్సరం ప్రాతిపదిక సంవత్సరంగా పరిగణించారు. వారి సంఖ్య 51, 95, 790 సభ్యత్వపుసూచీ 1957-58 లో 196 కు పెరిగింది. నాలుగుసంవత్సరాల వ్యవధిలో దాదాపు నూటికి నూరువంతులు పెరగడానికి కొత్తసంఘాల స్థాపన, ఇప్పటున్న సంఘాలకు అదనపు సభ్యులను చేర్చడం కారణాలు.

సభ్యత్వంపెరుగుదలరాష్ట్రాలవారీగా పరిశీలిస్తే బొంబాయి, ఆంధ్రప్రదేశ్‌లలో అత్యధికంగా వున్నది. ఈరాష్ట్రాలు ఒక్కొక్కదానిలో 1957-58 లో రెండులక్షలకుపైగా సభ్యులు చేరారు. మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబురాష్ట్రాలలో సభ్యత్వపు పెరుగుదల ఒక్కొక్క లక్ష. పశ్చిమ బెంగాలు రాష్ట్రంలోమాత్రం ఈ పెరుగుదల అతికష్టమైన. పైకాలంలో ప్రాథమిక సహకార సంఘాల ద్వారా గ్రామాల జనాభాలో నూటికి 3.15 వంతుల మందికి ప్రయోజనాలు రక్షించబడ్డాయి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలం ఆఖరునాటికి ఈ సహకారసంఘాల సభ్యత్వాన్ని 2 కోట్లకు పెంచాలని జాతీయాభివృద్ధిమండలి 1958 నవంబరు సమావేశంలో తీర్మానించింది.

హైదరాబాదు, ఏప్రిల్ 28: విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు విజయవాడ, రాజమండ్రి, కొత్తపేట, కాకినాడ, సామర్లకోట, ఏలూరువెళ్ళి మే 1 వ తేదీన తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విజయవాడ, గోదావరి, రాజమండ్రి, కొత్తపేట, కాకినాడ, సామర్లకోట, విజయనగరం, శ్రీకాకుళం, పర్యటించి మే 3 తేదీకి తిరిగివస్తారు.

ఆంతరంగికశాఖమంత్రి శ్రీ యం. నరసింగరావు ఏప్రిల్ 30 తేదీన కడప వెళ్ళి అక్కడినుండి సర్వోదయ వారోత్సవములలో పాల్గొనుటకు కందిమళ్ళపల్లి వెడతారు. మే 4 న తిరిగివస్తారు.

గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీకి రెండుపాలకవర్గాలు!

ప్రభుత్వ ఉత్తర్వు ఉల్లంఘన

గుంటూరు, ఏప్రిల్ 27: గుంటూరు జిల్లా హోల్ సేల్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్ష కార్యదర్శులుగా శాసనసభ్యులు శ్రీ ఎమ్. వెంకటరాజు, జి. వి. పున్నయ్యశాస్త్రి గారలను ఈ నెల 16 న ప్రభుత్వం నియమించింది. ఇదివరకటి పాలకవర్గం అధికారంలో ఉండవలసిన వ్యవధి ఈనెల 25 తో ముగిసింది. అధ్యక్ష పదవి బాధ్యతలను శ్రీ వెంకటరాజు ఇవాళ్ళ స్వీకరించారు.

ఇది ఇట్లా ఉండగా గుంటూరుజిల్లా హోల్ సేల్ మార్కెటింగ్ సొసైటి సర్వసభ్య సమావేశం శాసనసభ్యుడు శ్రీ జె. చంద్రమౌళి అధ్యక్షతన ఈనెల 23 న జరిగింది. సొసైటీ డైరెక్టర్లనూ, సభ్యులనూ సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు నియమించడం ప్రజాస్వామిక సంప్రదాయాలకు విరుద్ధమంటూ అసమ్మతి తెలియజేశారు. లోగడ జారీచేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా పాలకవర్గం సభ్యులను డిప్యూటీ రిజిస్ట్రారు నియమించారని తీర్మానంలో విమర్శించారు. ఈ కింది పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు-శ్రీ జె. చంద్రమౌళి. ఉపాధ్యక్షుడు-శ్రీ ఎ. వెంకటరావు. కోశాధికారి-శ్రీ ఎస్. రత్నయ్య, డైరెక్టర్లు-శ్రీయుతులు జి. బాపయ్య, సి. హెచ్. జగన్నాథం, కె. నాగయ్య, అంకయ్య, ఎ. సంజీవయ్య, డి. సంజీవయ్యగారలు.

ఏప్రిల్ 28 న ఈ సర్వసభ్య సమావేశం జరపడానికి వీలులేదని జిల్లా మున్సిఫ్ కోర్టుచేత, ప్రభుత్వం నియమించిన డైరెక్టర్లలో ఒకరైన శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి వుత్తరువులు జారీ చేయించారట. వారి ఆ వుత్తరువులు అందేలోగానే పైన వివరించిన సర్వసభ్య సమావేశం జరిగిందట. ఇవాళ్ళ కోర్టువాయిదాకి సెలవని ఆ డైరెక్టర్లు ప్రకటించారట. (స్వ. వి.)

విడుదలరుసభ్యులుగల కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసుకొన్నామని, (సాధారణ పంట పండేది) అయితే ఆయాప్రాంతాల భూసారంబట్టి కూడా పరిమితి కొద్దిగా మారుతుందనీ చెప్పారు. తేయాకుతోటలప్రాంతాలు, పాడికేంద్రాలు, ఉన్నికేంద్రాలు అగ్రవ్యావసాయక ప్రాంతాలు, ఫ్యాక్టరీకి స్వంతంగా గల చెరకు భూములు, ఇంకా కొటలు, ఈ పరిమితినుంచి మినహాయించాలని ప్రణాళికాసంఘం ఉపసంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించిందని వివరించారు. మతి సంబంధమైన ట్రస్టుల భూములకు మినహాయింపు ఇవ్వకపోయినా ధర్మనిధులు, వాక్ఫులు, అగ్రవ్యావసాయక భూములకు మినహాయింపు ఇస్తారని, సహకార వ్యవసాయంచేసేందుకు ఇష్టపడినవారిలో కూడా పరిమితి మించిన భూములుగలవారు తమ అదనపు భూములను వదులుకోవాల్సి వుంటుందని తెలిపారు. పరిహారాల చెల్లింపు, మిగులు భూమిపంపిణీ వివరాలు తేల్చేందుకు ఒక ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించిందన్నారు.

ఈ పరిమితి నిర్ణయం మూలంగా సుమారు 15 లక్షల ఎకరాలభూమి మిగులదనని వివరించారు.

అమెరికా ఉపగ్రహం నెలకూలిందా?

జొహాన్సెస్‌బర్గ్, ఏప్రిల్ 26: క్రిందటిరాత్రి ట్రాన్స్‌వాల్, బెటావ్‌లమీదుగా పోతూ మండుతూ కనిపించిన పెద్దవస్తువు అమెరికా ఉపగ్రహం డిస్కవరర్ 11 అయిఉండవచ్చునని భావిస్తున్నారు.

ఈ వస్తువు లక్షణాలు, డిస్కవరర్ 11 ను పోలిఉన్నట్లు కనిపించాయని, ప్రిటోరియా వద్దగల ఒలిఫాంట్స్ ఫాంటీన్ ఉపగ్రహ కక్ష్యాకేంద్రం ఉద్యోగి ఒకరు వెల్లడి చేశారు. ఈ డిస్కవరర్ 11, తన పరిభ్రమణాన్ని, క్రిందటి రాత్రితోనో, నేటి ఉదయంతోనో ముగించవలసి ఉంది.

మారిషస్‌లకు సౌహార్ద సంఘం

ముఖ్యమంత్రికి రామమూర్తి అప్పన్న విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 27: మారిషస్ దీవులలోవుంటున్న ఆంధ్ర సోదరులను కలుసుకొనుటకుగానుఆంధ్రప్రదేశ్ నుండి ఒక సౌహార్ద సంఘమును పంపడం అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక విజ్ఞప్తిలో మారిషస్ ఆంధ్ర మహాసభ ప్రతినిధి శ్రీ రామమూర్తి అప్పన్న సూచించారు. ప్రస్తుతం ఇక్కడ వున్న శ్రీ అప్పన్న దేశంలో ఒక సంవత్సరం పాటు పరిశీలనా పర్యటన చేయదలచారు.

దీవులలోని ఆంధ్రులలో తెలుగు భాషా జ్ఞానమును పెంపొందించే నిమిత్తం ఇంగ్లీషు, తెలుగు వచ్చిన ఇద్దరు పండితులను పంపవలసిందని కూడా శ్రీ అప్పన్న విజ్ఞప్తిలో కోరారు.

శ్రీ అప్పన్న ఇంకా ముఖ్యమంత్రికి ఈ విషయాలు తెలియజేశారు: "1860 దరిమిలా వలస పోయిన దాదాపు 40 వేలమంది తెలుగువారు ప్రస్తుతం మారిషస్ దీవులలో వుంటున్నారు. 1946 లో పోర్టు లూయీ వద్ది ఆంధ్ర మహాసభ ఏర్పడింది. దీని క్రింద దీవులంతటా 45 శాఖలున్నాయి. మహాసభ తెలుగు నేర్పేందుకుగాను 26 పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రుల యాజమాన్యం క్రింద అనేక దేవాలయాలు, ఒక ధర్మశాలవున్నాయి. ఆంధ్ర మహాసభకు తోడుగా మహిళా సభ కూడా ఒకటి పనిచేస్తోంది. మారిషస్ రేడియో వారానికొకసారి 15 నిమిషాలపాటు తెలుగులో కూడా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరినుండి ఏడుపాఠశాలలో తెలుగు బోధనను ఆమోదించారు. ఉపాధ్యాయుల కొరతవలన ప్రభుత్వం వారు ఇచ్చే సౌకర్యాలను వినియోగించుకోనలేకుండా వున్నాము."

"వెంటనే జరుగవలసినవి కొన్ని వున్నాయి. అవి: ఒక చిన్న ముద్రణాలయం, తెలుగు టైపురైటరు, జాతీయ ప్రాంతీయ నాయకుల చిత్రాలు ఆంధ్రులోని దేవాలయాల చిత్రాలు, తెలుగు ఫిలిములు, గ్రామఫోను రికార్డులు కెమేరా, మాజిక్ దీపం అని శ్రీ అప్పన్న చెప్పారు.

ఈనెలా రంభంలో సికింద్రాబాదులో జరిగిన బహిరంగసభలో వివిధ సంస్థలు, వ్యక్తులు వంద పుస్తకాలను, మ్యాపులను ఒబూకారించి వున్నట్లు శ్రీ అప్పన్న ముఖ్యమంత్రికి తెలియజేశారు.

మారిషస్‌లో వుంటూవున్న ఆంధ్రరాష్ట్రానికి చెందిన విద్యార్థులకు బర్సారీస్ విద్యార్థి వేతనాలు మంజూరు చేయించాలని కూడా శ్రీ అప్పన్న ముఖ్యమంత్రిని కోరారు.

1960 లో సోషలిస్ట్ సత్యాగ్రహం

ఈలోగా ప్రజాభిమాన సంపాదనకు కృషి

వారణాసి, ఏప్రిల్ 27: 1960 లో దేశవ్యాప్తంగా ప్రారంభించదలచిన సత్యాగ్రహానికి ప్రజల అభిమానం సంపాదించేనిమిత్తం మే 15 నుంచి రెండు నెలలపాటు ప్రచారోద్యమం సాగించాలని అఖిలభారత సోషలిస్టు పార్టీ మహాసభ నిర్ణయించింది.

1960 మే 8 తేదీన సోషలిస్టు కార్యకర్తలు దేశం నలుమూలలనుంచి ఢిల్లీ యాత్ర బయలుదేరి, భారతీప్రభుత్వానికి పార్టీకార్యక్రమాల ప్రణాళికను సమర్పించడం మంచిదని ఈ తీర్మానం సోషలిస్టు పార్టీ పార్లమెంటరీబోర్డు సూచించింది. ఈ కార్యక్రమాలకు భారతీ ప్రభుత్వం, ఒకగడువులోగా అంగీకరించకపోయినట్లైతే పార్టీ సత్యాగ్రహాన్ని ప్రారంభిస్తుంది.

మే 15 నుంచీ ప్రారంభమయ్యే ప్రచార ఉద్యమం సందర్భంలో సోషలిస్టుపార్టీ కార్యకర్తలలో ప్రతి ఒక్కరు ఇంటింటికీ తిరిగి ఉద్యమాన్ని ఎందుకు ప్రారంభించవలసివచ్చిందీ ప్రజలకు వివరిస్తారు.

అల్జీరియన్లకు ఇరాక్ మద్దతు

ఆర్థిక సైనిక సహాయం చేసామని వాగ్దానం

బాగ్దాద్, ఏప్రిల్ 26: అల్జీరియన్లు స్వాతంత్ర్యం పొందేవరకూ అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి ఆర్థిక సైనిక సహాయం చేస్తానని ఇరాక్ ప్రభుత్వం వాగ్దానం చేసింది.

అంతర్జాతీయ రంగంలో అల్జీరియన్ల వాదానికి మద్దతు ఇవ్వటానికి కూడా ఇరాక్ అంగీకరించింది.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని శ్రీ ఫరాత్ అబ్బాస్, మరికొందరు మంత్రులు నాలుగురోజుల క్రితం ఇక్కడికి వచ్చారు. వారు ఇక్కడినుంచి వెళ్ళిపోయేముందు శ్రీ అబ్బాస్, ఇరాక్ ప్రభుత్వమూ కలిసి ఒక ప్రకటన చేశారు. అందులో ఈ అంశాలు వెల్లడించారు.

మలయాను భారత దేశంనుంచి టికాలమందు

సింగపూర్, ఏప్రిల్ 26: భారతదేశం, మలయాకు బహూకరించిన 450 పేల మోతాదుల మసూచికపు టీకా మందు ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో నేడిక్కడికిచేరింది. దీనిని వెంటనే మలయన్ ఎయిర్ వేస్ విమానంలో కౌలాలంపూర్ కు పంపించారు.

మద్యనిషేధం కేసులో మోటారుకారు జప్తు

నందిగామ మేజిస్ట్రేట్ తీర్పు రద్దుచేస్తూ పునర్విచారణకు హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 27: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యా॥ శ్రీ రంగనాథంచెట్టి హైదరాబాదు వాస్తవ్యుడు శ్రీ గణపతిరావు మల్లార్‌పాంజేపెట్టుకున్న రివిజన్ పిటిషన్‌పైన గురువారంనాడు తీర్పు చెప్పారు. కృష్ణాజిల్లా, నందిగామ సబ్‌మాజిస్ట్రేటు తనకు సంబంధంలేని ఒక మద్యనిషేధం కేసులో తన కారును జప్తుచేయటం అశాస్త్రీయం, అక్రమం అని శ్రీ గణపతిరావు అర్జీలో చెప్పుకున్నాడు.

ఆ అర్జీలో ఇంకా ఇట్లా తెలియజేశాడు: "నేను లేనప్పుడు నాకు ఎరుక లేకుండా నా కుమారుడు రామారావు పురఫ్ బాబూరావు కొంతమందితో తన మోటారుకారు హెచ్. టి. హెచ్. 979 ను దొంగసారాతో కృష్ణాజిల్లా తిరుకొని వెళ్ళాడు. కృష్ణా పోలీసులు కారును రోడ్డుమీద ఆపి రామారావు, అతని సహచరులపైన నందిగామ సబ్ మాజిస్ట్రేటు కోర్టులో కేసు పెట్టారు. మాజిస్ట్రేటు మద్యనిషేధం చట్టంక్రింద వారిని నేరస్థులుగ నిర్ణయించి శిక్ష విధించారు. తీర్పులో, మాజిస్ట్రేటు, నేరంలో వాడినందున కారును జప్తుచేయాలని వుత్తర్వుచేశారు.

తరువాతి నేను లేనప్పుడు జరిగిన విషయం అంతా తెలుసుకొని నందిగామవెళ్లి కారు తనదనీ, తనని విచారించకుండా, కారును జప్తుచేయటానికి వీలులేదని మాజిస్ట్రేటుకు అర్జీ పెట్టాను. కేసువిచారణ, తీర్పు చెప్పటం పూర్తి అయిందని చెప్పి మాజిస్ట్రేటు అర్జీని త్రోసివేశారు. తీర్పునకలు కోరగా తీర్పుతో నాకు ఏమీ సంబంధంలేదని చెప్పి నకలు ఇప్పించ నిరాకరించారు. కృష్ణాజిల్లా జడ్జిగారు మాజిస్ట్రేటు వుత్తర్వును మార్చటానికి నిరాకరించారు." హైకోర్టుకు వచ్చి తీర్పు నకలు ఇప్పించకపోవటం, విచారణ జరపకుండా అర్జీని త్రోసివేయటం తప్పు అని రివిజన్ దరఖాస్తు పెట్టుకున్నాడు. అర్జీదారునికి తెలిసే అతని కొడుకు, వాని సహచరులు కారును తప్పుడుపనికి వాడినట్లు మాజిస్ట్రేటు ఎక్కడా చెప్పలేదు.

బెంచువకోర్టు వుత్తర్వులను రద్దుచేస్తూ "అర్జీదారుడు తాను కారు యజమానని చెప్పినప్పుడు కారును జప్తుచేస్తూ తాను యిచ్చిన తీర్పు నకలును ఇవ్వటానికి నిరాకరించటం మాజిస్ట్రేటుది తప్పు. అర్జీలోని ఆరోపణలను విచారించి నిరాకరించి కూడా మాజిస్ట్రేటు తప్పుచేశారు. కనుక ఆయన వుత్తర్వులు నిలవవు" అని చెప్పి మద్యనిషేధపుకేసులో ఇచ్చిన తీర్పు నకలును ఇప్పుడు అర్జీదారునికి ఇప్పించాలనీ, అర్జీలోని ఆరోపణలను హైదరాబాదుజిల్లా మాజిస్ట్రేటు ధర్మసమ్మతంగా విచారించి పరిష్కరించాలనీ వుత్తర్వు చేశారు.

అర్జీదారుని తరఫున శ్రీ అడివి రామారావు, ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదించారు.

సోలిపూర్ గ్రామంలో దారుణహత్య

హంతకుల కోసం పోలీసుల అన్వేషణ

హైదరాబాదు, ఏప్రిల్ 28: మహబూబ్‌నగరంజిల్లా సోలిపూర్ గ్రామంలో ఏప్రిల్ 16 తేదీన ఎవరో ఒక గ్రామస్థుని నగలకోసం హత్యచేసినట్లు అవ్యక్తి తాను రజకకులస్థుడని చెప్పినట్లు ఇక్కడికి అందిన వర్తమానం ద్వారా తెలుస్తోంది.

ఎవరో ఒకవ్యక్తి ఏప్రిల్ 15 తేదీన ఆ గ్రామంవెళ్ళి తానుకూడా తనకులస్థుడనే చెప్పి ఒక రజకుని ఇంట్లోదిగాడు. ఆ మర్నాడు గొడెం రామయ్య అనే గ్రామస్థునితో పరిచయం ఏర్పడింది. ఆ రామయ్య అనే వానికి 'మాహెం' అనే వ్యాధివుంది. ఈ అపరచిత వ్యక్తి మృతునితో తాను మూలికా వైద్యం చేస్తానని చెప్పగా గ్రామస్థుడు చికిత్సకు వప్పుకున్నాడు. ఆ వచ్చినవాడు అతనిని నగరిలోని రిజర్వు అడవికి తీసుకొనివెళ్ళి చంపేశాడు. చంపిన తరువాత శవంమీదవున్న వెండి మురుగు, వెండిపట్టాలను తీసుకొని మాయమయ్యాడు. ఆచూకీతీసి నేరస్థుని పట్టుకొనుటకు పోలీసులు తీవ్రంగా అన్వేషణ జరుపుతున్నారు.

ఆంధ్రకు 30 వేల తమిళుల బదిలీ

(1 వ పేజి తరువాయి)

ఏమీ జరుగలేదు. అందువలన సరిహద్దులమార్పు ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. పార్లమెంటు సమావేశం మే 8 తేదీతో ముగుస్తోంది. అందువలన బిల్లు అక్టోబరు ఒకటిలోగా అమలు జరుగుతుందనుకోవటానికి వీలులేదు." అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

బిల్లు పరతులు

బిల్లు పరతులను వివరిస్తూ ఆర్థిక మంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "క్లాజు 3 లో ప్రాంతాల పరటా వివరంవుంది. మిగిలిన క్లాజులు ఈ మార్పు ఫలితంగా వుత్పన్నమయ్యే వివిధ సమస్యలకు సంబంధించి వున్నాయి. శాసనసభ బలగము 205 నుండి 206 కు పెంచుతారు. అయితే ఈ సారి ఎన్నికలకు జరిగే నియోజకవర్గ పునర్విభజన మొత్తం సభ్యులసంఖ్య 205 కు మించకుండా వుండేటట్లు సరిహద్దు జిల్లాలలోని నియోజకవర్గాలను సర్దుబాటు చేస్తారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని తిరుత్తణి నియోజకవర్గం సభ్యుడు మద్రాసు శాసనసభలో చేరుతారు.

ఆరణియార్

